
# సాగు నీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




2 లో..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 13, 2024



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# రాబోయే ఐదు సంవత్సరాల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి





2 లో..

**ఖమ్మం, (సూర్య బ్యూరో)** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు సంవత్సరాల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని దానవాయిగూడెం, రామన్నపేట, పట్వారీగూడెం, కామంచికల్, పడమటి తండా, జాన్ బాద్ తండా, దారేడు గ్రామాల్లో మంత్రి పర్యటించారు.

## తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు షేర్పు ఉద్యోగులు వినతి



2 లో..



## కరెంటు మంచిగా వస్తుందా?

-ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది?
-మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించే ఆలోచన చేస్తున్నాము
-రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీనవర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే మా ప్రభుత్వ లక్ష్యం ఆరు గ్యారంటీల్లో ఐదు అమలు చేశాం
-మా ప్రభుత్వంలో ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీన వేతనాలు

బస్సులో ప్రయాణించి, మహిళలతో ముచ్చటించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



2 లో..



## రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలి

అవసరమైన ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలు ఏర్పాటు చేయాలి
ఎన్‌హెచ్ఏఐ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

2 లో..



**సూర్యా ప్రతినిధి ఖమ్మం** రహదారుల పనుల్లో వేగం పెంచి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులతో ఖమ్మం%-%దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-365బిజి) ఖమ్మం-అశ్వారావుపేట రోడ్డు పనుల పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్లూరు నుండి మధిర రోడ్డు దగ్గర, ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర వేంసూరు నుండి సత్తుపల్లి రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి సూచించారు.

## పది రోజుల్లో మళ్లీ వస్తా...!

2 లో..



పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు...!!
- నాణ్యత లోపించినా ఊరుకునేది లేదు
- మున్నేరు ఆర్సీ వాల్స్ సందర్శనలో అధికారులతో మంత్రి పొంగులేటి

# సాగు నీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి

ఖమ్మం, (సూర్య బ్యూరో)సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ లో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ,ప్రపంచంతో పోటీపడే విధంగా ఖమ్మం జిల్లా ను అద్భుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఉద్యోగులు పారదర్శకంగా, జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవడం వల్ల ఆర్థిక వనరులు పెరుగుతాయన్నార వ్యవసాయానికి కావాల్సిన సాగు నీరు అందించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్, మధ్య తరహా, చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండరు తయారు చేసుకుని ఆ ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్లాలన్నారు. మొదటగా ఆరు నెలలో పూర్తయ్యే ప్రాజెక్టులు, ఏడాది లోపు పూర్తయ్యే ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకునే ప్రాజెక్టులకు సంబంధించి క్యాలెండర్ తయారు చేసుకుని నిర్ణిత గడువులోగా పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పని చేయాలన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇప్పటికీ పనులు మొదలు కానీ (ఉదాహరణకు పంద్రేగుపల్లి) ప్రాజెక్టుల పనులను సత్వరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నుంచి వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొని వాడుకునే విధంగా సాగునీటి పారుదల శాఖ అధికారుల పనితీరు ఉండాలన్నారు.

ప్రభుత్వం విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చింది ఈ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయడానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి ఒక మోడల్ గా అద్భుతంగా నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొరకు రెవెన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమీక్ష లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సమస్యలు అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. సమీక్ష లో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పాలేరుకు సంబంధించి 20 కోట్ల ఖర్చుతో 18 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించవచ్చన్నారు. సీజన్ లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు, చిన్న చిన్న పనులు పూర్తి స్థాయిలో చేసి, వాటి పూర్తి సామర్థ్యం తో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన అభివృద్ధి పరచాలన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పన దిశగా చర్యలు వేగం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్గించి, నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, విద్యా శాఖలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లచే పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యే లు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిఇఓ సోమశేఖరశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఐదు సంవత్సరాల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు





పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాంరెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేస్తానని ఆయన తెలిపారు. అతికొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత కరెంటు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పాలేరు తన సొంత ఇల్లని, ప్రజలు ఇచ్చిన పదవితో వారి కోరికలు అన్నీ తీరుస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి శాసన మండలి సభ్యులు బాలసాని లక్ష్మి నారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు మంచిగా వస్తుందా?

ఖమ్మం, (సూర్య బ్యూరో): కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాధపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నదని, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నదని ఆయన అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నదని డిప్యూటీ సీఎం వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించామన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నదని అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నదని, గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయని, అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశామని తెలిపారు. ఆర్టీసీకి ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నామన్నా ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పది రోజుల్లో మళ్లీ వస్తా...!

## పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు...!!

## - నాణ్యత లోపించినా ఊరుకునేది లేదు

## - మున్నేరు ఆర్సీ వాల్స్ సందర్శనలో అధికారులతో మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ ఇప్పటికే నాలుగు నెలల ఆలస్యం అయింది.... ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి.... ఇందుకోసం ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడండి.... పది రోజుల్లో మళ్లీ వస్తా.... పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు.... నాణ్యత లోపించినా ఊరుకునేది లేదంటూ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో పేర్కొన్నారు. దానవాయిగూడెంలో మున్నేరు ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో గణేష్ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.... యుద్ధప్రాతిపదికన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభత్వ భూములను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని సూచించారు. గోళ్లపాడు సైడ్ డ్రైన్ల మాదిరిగా మున్నేరు సైడ్ డ్రైన్ లను నిర్మించాలని ఆదేశించారు. స్టార్టింగ్ పాయింట్ ఎండింగ్ పాయింట్ లను గుర్తించి సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రామ్మూర్తి నాయక్, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలి

అదే విధంగా కల్లూరు నుండి మధిర రోడ్డు దగ్గర ఇప్పటికే జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ వారు అనుమతి ఇచ్చారని, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి వేంసూర్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లుకు కూడా అనుమతివ్వాలని సూచించారు. ఈ సమస్యను సైతం త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు.ఖమ్మం పట్టణంలోకి ప్రవేశించేందుకు ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు, సర్వీస్ రోడ్లు గురించి అధికారులకు పలు రకాల సూచనలు చేశారు. వీటన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సైట్ పరిస్థితుల ప్రకారం సర్వే చేసి సాంకేతిక నివేదిక అందజేస్తామని మంత్రి కి ఎన్హెచ్ఏఐ అధికారులు వివరణ ఇచ్చారు.ఖమ్మం%-%అశ్వరావుపేట రోడ్డు ఎన్హెచ్%-%365బిబి ఏర్పడిన గుంటలను తక్షణమే పూడ్చి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైతే సమస్యలు పరిష్కారానికి కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నాణ్యత ప్రమాణాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు షేర్పు ఉద్యోగులు వినతి

**ఖమ్మం సూర్య ప్రతినిధి జూన్ 12 .**

ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో బుధవారం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తమను ఆదుకోవాలని, కోరుతూ షేర్పు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు తమ సమస్యలను వివరిస్తూ, ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మణ్రావు ,గౌరవ సలహాదారులు అదనపు డి ఆర్ డి ఓ నూరుద్దీన్ ,మహిళా ప్రతినిధి ఎస్ రేవతి, ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం ను కలిసి వారికి వినతి పత్రాన్ని అందజేసి మా సమస్యల పరిష్కరించాలని, వారు మంత్రి భట్టిని కోరారు.ఉద్యోగుల జీతాలు ,బదిలీలు ,పెండింగ్ లో ఉన్న డి ఏ లు ఐ ఆర్ దీర్ఘకాలికంగా ఉన్న ప్రమోషన్స్ బదిలీలు తదితర సమస్యలను వాటిని వెంటనే పరిష్కారం అయ్యేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు వినతిని అందజేశారు.పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు దృష్టికి తమరు తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం కు వినతిని సమర్పించారు.

# ఘనంగా జలగం వెంగళరావు 24వ వర్ధంతి

**- పూలమాల వేసి నివాళ్ళులర్పించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి,రాష్ట్ర నాయకుడు డా.దయానంద్**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

స్వర్గీయ జలగం వెంగళరావు 24వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం పట్టణ శివార్లలోని జలగం వెంగళరావు పార్క్ లో జరిగిన వేడుకలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు హజరై జలగం కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు ళ్లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టి పేదల సాధక,బాధలను దగ్గరగా చూసిన జలగం వెంగళరావు అంచలంచెలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 6వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా రైతాంగానికి ఆయన సాగునీటి కష్టాలను తొలగించేందుకు చేపట్టిన నాగార్జున సాగర్ కాలువలు నేటికి ఆయన పేరును జపించేలా,వందల మందికి ఆదర్శంగా నిలిచేలా ఉన్నయన్నారు.సత్తుపల్లి కీర్తిని దేశానికి పరిచయం చేసిన జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలకు హాజరవ్వటం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు, పింగళి సామ్యేల్, గాదే చెన్నారావు, కమల్ పాషా,నరుకుళ్ళ అప్పారావు,నరేంద్ర రెడ్డి, అక్కిరెడ్డి , జీవన్, పంతంగి మారుతి,సందీప్ గౌడ్,జలగం అభిమానులు పాల్గొన్నారు.

# గొప్ప పరిపాలన ధక్షుడు జలగం వెంగళరావు

### ఘనంగా జలగం వెంగళరావు 25వ వర్ధంతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు 25 వ వర్ధంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో మాలోతు రాధా కృష్ణ ఆధ్వర్యంలో దివంగత వెంగళరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జలగం వెంగళరావు తనయుడు మాజీమంత్రి జలగం ప్రసాద్ హాజరై జలగం వెంగళరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీఎం బంజర్ రింగ్ సెంటర్లోని గాంధీ విగ్రహం వద్ద పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి, ఖమ్మం జిల్లాకి చేసిన మేలు సేవలను వివరించి గుర్తుచేసుకొని గొప్ప పరిపాలన దక్షుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, కాక వెంకటేశ్వర్లు, చీకటి చిన్న నరసింహారావు, షేక్ కరీముల్లా, మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, వంగ నిరంజన్ గౌడ్, పిల్లి నవజీవన్, వంగా వెంకటేశ్వర్లు, దొంతు మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.





# ఉసిరికాయలపల్లిలో ఘనంగా గంగమ్మ తల్లి ప్రతిష్ట

### యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి జూన్ 12)మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో యాదవ మహారాజుల ఆరాధ్య దేవత గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ కోట మైసమ్మ తల్లి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పరస పట్టాభి రామారావు చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయ్య కైలాష్ శర్మ ఉసిరికాయలపల్లి యాదవ సంఘం నాయకులు అందరూ పాల్గొని డాక్టర్ పరస పట్టాభి రామారావుని యాదవ సంఘం నాయకులు అందరూ సాల్వతో సన్మానించడం జరిగింది.జై యాదవ్ జై జై యాదవ్ జై ఉసిరికాయలపల్లి.ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు జాల సాంబ యాదవ్,గడ్డం వెంకటేశ్వర్లు, రెడ్డబోయిన తిరుపతిరావు,దాసరి మల్లయ్య,రెడ్డబోయిన వెంకటేశ్వర్లు,మండల వెంకన్న,కొమ్ము వెంకన్న,గడ్డం పెద్ద బక్కయ్య,పచ్చిపాల సైదులు,పచ్చిపాల తిరుపతిరావు, రెడ్డి బోయిన రవి,రాచబండి నాగేశ్వరరావు యాదవ్ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన వేసవి కరాటే శిక్షణ తరగతులు





వైరా.సూర్యమేజర్ న్యూస్: వేసవి ఉచిత కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం భద్రాద్రి మాస్టర్ ఆర్ అండ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి రఘు కరాటి మాస్టర్ నిర్వహించిన కార్యక్రమం ఈ కార్యక్రమానికి హాజరైన వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కాంగ్రెస్ నాయకులు పణితి సైదులు టీచర్ రాంబాబు తెలంగాణ సీనియర్ కరాటే మాస్టర్ శేఖర్ పాల్గొని కరాటే నేర్చుకునే విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు వారికి బహుమతులు అందజేయడం జరిగింది. కరాటే నేర్చుకున్న బాల బాలికలకు సర్టిఫికెట్లు ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరాటే మాస్టర్ రఘు అభినందించారు.

# బైక్ ని ఢీకొట్టిన గుర్తు తెలియని కారు

### ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...పెనుబల్లి మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన మరీదు నాగరాజు అనే వ్యక్తి పెనుబల్లి గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చి తిరిగి రామచంద్రాపురం బైక్ పై వెళుతున్న క్రమంలో సీతారామపురం వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో బైక్ పై వెళుతున్న నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం బాధితుడికి మెరుగైన వైద్యం కోసం తిరువూరు కి తరలించారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానించిన పుల్లూరి నాగయ్య

వైరా.సూర్యమేజర్ న్యూస్:ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల కోసం తపించే వ్యక్తి నిరుద్యోగుల కోసం గలమెత్తిన నిరుద్యోగుల ఆరాధ్య దైవం, తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనలో నలిగిపోతున్న ప్రజలను చూసి చలించిపోయి, కుటుంబ పాలన అంతం కోసం 10 సంవత్సరాల పాటు పోరాడిన, తీన్మార్ మల్లన్న ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రులు చట్టసభల్లోకి పంపించడం చాలా ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. అనంతరం తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ క్రమశిక్షణ చైర్మన్ పుల్లూరి నాగయ్య ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా తీన్మార్ మల్లన్న టీం సభ్యులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ స్టాపర్ కాకాటి వినోద్ కుమార్, గుంటుపల్లి కృష్ణ, తెల్లూరి ప్రకాష్, భూక్యా అంజి, నరసింహారావు, పవన్,శేషగిరిరావు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఐ.ఎన్.టి.యూ.సి కృషి వల్లే సింగరేణి ఉద్యోగాలకి వయస్సు పెంపు

## ఐ.ఎన్.టి.యూ.సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి సంస్థలో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న సింగరేణి వారసుల ఉద్యోగ వయసు 35 నుండి 40 సంవత్సరాల పెంపుకు సర్క్యూలర్ వెలువడటం పట్ల ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కృషి ఎంతో ఉందని ,దీంతో కార్మికులు , కార్మిక కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఐ.ఎన్.టి.యూ.సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో వారసులు ఉద్యోగ వయసు పెంపుకై అభ్యర్థిస్తూ చాలామంది ఉద్యోగం కోసం ఎదురు చూశారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి మాట ఇచ్చి ఎన్నికల కోడ్ పూర్తైన తర్వాత సర్కులర్ జారీ చేయించిందన్నారు. తేదీ 09/03/2018 నుండి ఉత్తర్వులు అమలులో ఉంటాయని తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రత్యేక చొరవతో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ వినతి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సింగరేణి యాజమాన్యంతో సర్కులర్ జారీ చేయించడం పట్ల వారికి , సింగరేణి చైర్మన్ కి కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు సొంతింటికల , ఆదాయ పన్ను తదితర సమస్యల పరిష్కారానికి నిరంతరం ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ రామారావు , చెన్నకేశవరావు , కోటి , రషీద్ , మోహన్ బేగ్ , చాంద్ , రఘువీర్ , తిరుపతి , సుదర్శన్ , రామచందర్ , దావూద్ , రాజేందర్ , రవి , పాషా , హరి తదితర నాయకులు ,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# తల్లితండ్రుల కల నెరవేర్చిన కుమార్తె

**అత్యధికసాంద్ర పద్ధతిలో మామిడిని సాగుచేసి అధిక దిగుబడులు**




**పొందు అనే అంశంపైన పరిశోధన చేసి పీహెచ్డీ పొందిన డా. పూజ.**

కల్లూరు ,సూర్య మేజర్ న్యూస్(జూన్12): మండల పరిధి రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యద్దనపుడి పూజ అత్యధికసాంద్ర పద్ధతిలో మామిడి సాగుపై పరిశోధన చేయగా పీహెచ్డీ పట్టాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ చేతులమీదుగా అందుకున్నారు. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యద్దనపుడి నాగశేషులు - శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె పూజ తన ప్రాథమిక విద్యను అదే ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలోను, 6-10 వ తరగతి వరకు కల్లూరు - గీతాంజలి పాఠశాలో పూర్తి చేసి , ఇంటర్ శ్రీ చైతన్యం కళాశాల నందు అభ్యసించి, తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల - రాజేంద్ర నగర్ హైదరాబాదులో సీటు సాధించి డిగ్రీ, పిజి, పిహెచ్డి పూర్తి చేశారు.

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన యూనివర్శిటి ప్రొఫెసర్ డా" ఎ. కిరణ్ కుమార్ నేతృత్వంలో "అత్యధిక సాంద్ర పద్ధతిలో మామిడి సాగు పై పరిశోధనలు చేసారు. ఈ పద్ధతిలో పండ్లను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేసే అంశంపై పీహెచ్డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా డా "పూజు మాట్లాడుతూ రైతులకు సేవ చేయాలనే, కోరికతోనే సాధన చేసి ఉద్యాన విద్యలో చేరానని, తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా, తండ్రి వ్యాపారం చేస్తూ ఎంతో కష్టపడి పీహెచ్డీ వరకు చదివించారన్నారు.దీని ద్వారా నా కల నెరవేరడం తో పాటు నా తల్లిదండ్రులు ఆశయాన్ని కూడా నెరవేర్చాన్నా అన్నారు. నా లక్ష్యం విద్యార్థులకు నాణ్యమైన బోధన, రైతులకు అధిక లాభాలు, ప్రజలందరికి పౌష్టిక ఆహారం లభించేవిధంగా సేవ చేయడమే తనకి ఇష్టం అని పేర్కొన్నారు.. ఉన్నత విద్యను అభ్యసించడానికి సహకరించిన తల్లిదండ్రులకు, శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజెశారు. ప్రస్తుతం పూజ అదే యూనివర్సిటిలో కాంక్టులో భోధన సిబ్బందిగా పనిచేస్తున్నారు...



# మిర్చి సాగుకు సై

## లిటిల్ హైబ్రిడ్ సీడ్స్ వారి బజరంగ్ మిర్చి విత్తనానికి భారీగా పెరిగిన డిమాండ్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**




'మిర్చి సాగుకు సై,'తింటే గారెలే తినాలి.. వింటే భారతం వినాలి' అనేది పాత సామెత. 'పండిస్తే మిర్చి పండించాలి.. లాభాలు దండిగా పొందాలి' అనేది నేటి రైతన్నల సంకల్పం. అయితే ప్రస్తుతం లిటిల్ హైబ్రిడ్ సీడ్స్ బజరంగ్ ప్రస్తుతం అధిక లాభాలు కురిపిస్తుంది అన్ని రకాల వాతావరణ పరిస్థితులు తట్టుకొని అన్ని రకాల నేలలకు అనువైన విత్తనం ఏదైనా ఉందంటే అది బజరంగ్ మాత్రమే . మిర్చి తోటలకు చాకిరీ ఎక్కువ.. పెట్టుబడీ ఎక్కువే.. మరి రాబడి కూడా ఆ స్థాయిలోనే ఉంటుంది. రైతులకు సేవ చేయటంలో ఎప్పుడు ఒక అడుగు ముందు ఉండే" శ్రీ రైతు డిపో" వారు రైతులకు మంచి దిగుబడును తెచ్చేవిత్తనాలనురైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు అందుకే రైతన్నలు మిర్చి సాగువైపు మొగ్గు చూపుతున్నారు. నాలుగు రూపాయలు వెనకేసుకోవాలంటే ఎర్ర బంగారం పండించాల్సిందే. మార్కెట్లో ఫుల్గా డిమాండ్ ఉన్న విత్తనాలు, లిటిల్ హైబ్రిడ్ సీడ్స్ వారి బజరంగ్ లభిస్తుండడంతో రైతన్నలు మిర్చి సాగుకు జై కొడుతున్నారు. డ్రిప్, మల్చింగ్ విధానంలో ఆధునిక వ్యవసాయానికి సై అంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో అధిక విస్తీర్ణంలో మిర్చి తోటలు ముమ్మరంగా సాగు చేస్తున్నారు.ప్రస్తుతం వ్యవసాయం లాభసాటిగా మారడంతో రైతులు వడివడిగా ముందుకుపోతున్నారు. పుష్కలంగా ఎరువులు, విత్తనాలు లభిస్తుండడంతో సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారు. తెలంగాణ జిల్లాల్లో వరి తరువాత అధిక విస్తీర్ణంలో పత్తి, మిర్చి సాగవుతున్నాయి. మిర్చికి అనుమైన మెట్ట నేల కలిగిన ప్రాంతం ఖమ్మం జిల్లాలో ఎక్కువగా ఉండడంతో ఇక్కడి రైతులు మిర్చిసాగు ఎక్కువగా చేస్తున్నారు. మార్కెట్లో ప్రస్తుతం లిటిల్ హైబ్రిడ్ సీడ్స్ సారీ బజరంగ్ మిర్చికి మంచి రేటు పలుకుతుండడం కూడా ఒక కారణం. ప్రస్తుతం రైతులకు లాభాలు కురిపించే పంట ఏదైనా ఉందంటే అది బజరంగ్ మిర్చి నే మార్కెట్ల్లో రికార్డు స్థాయిలో రేటు పలకడం వల్లే ఖర్చు ఎక్కువగా వచ్చినా అదేస్థాయిలో లాభాలు కూడా వస్తాయని మిర్చి సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు.ఇతర కంపెనీల విత్తనాలు వాడిన కొంతమంది రైతులకైతే సగటున 5క్వింటాళ్ల దిగుబడి సైతం రాలేదు. ఆశించిన ధరలు లభించక రైతులు అన్ని విధాలుగా నష్టపోవాల్సి వచ్చింది. అయితే గత ఏడాది ఖరీఫ్ లో లిటిల్ హైబ్రిడ్ సీడ్స్ వారి బజరంగ్ విత్తనాలు వాడిన రైతులకు మాత్రం మంచి దిగుబడి వచ్చిందని గత ఖరీఫ్ సీజన్లో విత్తనాలు వాడిన రైతులు తెలియజేశారు ఈ సంవత్సరం కూడా లిటిల్ హైబ్రిడ్ సీడ్స్ వారి బజరంగ్ విత్తనాన్ని రైతులకు కొరత లేకుండా అందించాలని శ్రీ రైతు డిపో యాజమాన్యాన్ని రైతు సోదరులు కోరుచున్నారు

# ప్రారంభ రోజే 'పాఠశాల' యూనిఫారమ్‌లు



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

పాఠశాల ప్రారంభం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాం బుధవారం పంపిణీ చేశారు.ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో బుధవారం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో ప్రాథమిక పాఠశాల మరియు హైస్కూల్లోని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న పాఠ్యపుస్తకాలను, యూనిఫాంలను ఉపాధ్యాయులు మరియు నాయకులు విద్యార్దులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మైత్రి మాట్లాడుతూ ఇటువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు. అలాగే మంచి అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని, వీరు అంకిత భావంతో పని చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి,కిషన్, రాజ్యలక్ష్మి, కోటేశ్వరరావు,కృష్ణ కుమారి, మరియు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అజ్గర్, గ్రామ మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు కోరట్ల పద్మ, వివఓ కొట్టె సుభాషిణి, మాజీ ఎస్సెంపీ చైర్మన్ సయ్యద్ నాగుల్ మీరా, గ్రామ నాయకులు మహమ్మద్ ఖాసీం బాబు, బట్టు బసవయ్య, కొట్టె శ్రీ రాములు,గండు సురేష్, ఐఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బైక్ ర్యాలీ

**షేక్ ఖాసీం సాహెబ్ ఆధ్వర్యంలో ముదిగొండలో బైక్ ర్యాలీ**



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:- జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ మంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ముదిగొండ నుండి ఖమ్మం కాల్వొడ్డు లోని నయాబజార్ స్కూల్ నుండి శ్రీ శ్రీ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ చేశారు. కావున జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ విద్యార్ధుల భవిష్యత్తుకు బాటలేస్తున్న ప్రభుత్వ బడులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్12) మండలంలోని తెలంగాణ పభుత్వ బడులు విద్యార్ధుల భవిష్యత్తు బంగారు బాటలేస్తున్నాయని ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్,ఎంపీడీవో సురేందర్ లు అన్నారు. 2 0 2 4 % - % 2 5 విద్యాసంవత్సర ప్రారంభం సంర్భంగా కారేపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్ధులకు పుస్తకాలు,యూనిఫాం పంపిణిని ప్రజాప్రతినిధులు,అధికారులు చేపట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాం,మధ్యాహ్న భోజనం అందిస్తూ ప్రయివేటుగా ధీటుగా ప్రభుత్వ బడులు పటిష్టంగా ఉన్నాయన్నారు. మండలంలోని 86 పాఠశాలలో అందరికి పుస్తకాలు యూనిఫాంను బడులు ప్రారంభమైన రోజునే అందించటం అభినందనీయమన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమరావతి ఆంధ్ర రాజధానిగా వర్ధిల్లుతుంది

**–వేద పండితులు, జ్యోతిష్య కేసరి అవార్డు గ్రహీత, కామవరపు విజయ మారుతి శర్మ..**



దమ్మపేట సూర్య (మేజర్‌న్యూస్)– ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ కూటమిగా ఏర్పడి ఇటీవల వెల్లడించిన ఎన్నికల ఫలితాలలో కూటం అభ్యర్థులు అనూహ్యమైన ఫలితాలను సాధించి బుధవారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. కాగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో జరగబోయే శుభాలను, చిన్నపాటి అవాంతరాలను దమ్మపేట పట్టణ వేద పండితులు, జ్యోతిష్య కేసరి బిరుదాంకితులు కామవరపు విజయ మారుతి శర్మ బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గురించి ఆయన వివరిస్తూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన ముహూర్తం పంచక రహితం అయినదని దీనివల్ల ప్రభుత్వానికి శుభాలు కలిగి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. లగ్నాధిపతి దశమ స్థానంలో మూడు శుభగ్రహములతో మంచి జరగబోతుందని ఈ శుభ గ్రహములతో ఐదు సంవత్సరములు ప్రభుత్వం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. దశమంలో నాలుగు గ్రహములు ఉండడం చేత ప్రభుత్వ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని ఈ క్రమంలోనే చిన్నపాటి ఇబ్బందులను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని అయినప్పటికీ ప్రభుత్వ పాలన జన రంజికంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా లగ్నంలో క్షిణఇంద్రుడు, సప్తమంలో శని ఉండడం వలన చంద్రబాబు నాయుడుకు కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. భాగ్యధిపతి స్వక్షేత్రంలో భాగ్యస్థితి దానాధిపతి..మిత్ర క్షేత్రములో దశమంలో ఉన్న కారణం చేత ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి పుష్కలంగా ఆదాయం చేకూరుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఒప్పించి అభివృద్ధి బాటలోకి నిధులు చేకూరుతాయని అన్నారు. లాభదిపతి బుధుడు దశమంలో ఉండటం చేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెూదా రిత్యా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారన్నారు.ఈ దిశలోనే ధనాధిపతి బుధుడు శుభా గ్రహణంలో కలసిఉండటంతో ధనగమము, పరిశ్రమలు, ఐటీ కాంపినిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో అధికంగా విస్తరిస్తాయని వెల్లడించారు. లాభాదిపతి దశమస్థానంలో మిత్రక్షేత్రంలో ఉండడం వలన మంచి ధన భాగ్య వృద్ధి కలుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం నుండి ప్రస్తుత ప్రభుత్వం లోనికి వలసలు ఏర్పాడతాయని తెలిపారు. ధనాదిపతి బుధుడు భాగ్యధిపతి కుజ నక్షత్రంలో ఉండడం చేత ధన, భాగ్య వృద్ధి కలుగుతుందని అన్నారు.అదే విధంగా ముందు ఎదుర్కున్న అవినీతి ఆరోపణలపై కుభాకోణలపై కేసులు అయ్యే అవకాశం ఉందని తెలిపారు.లగ్నములో చంద్రుడు సప్తము, శని, అష్టము, రాహువు, ఉండడం చేత ప్రభుత్వంలో కొంతమంది మంత్రులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.లగ్నము, వర్గోత్తమాంశ పొందినందుకు గాను నవంశలగ్నము నందు సుభాగ్రహము, బుధుడు ఉండడం ప్రభుత్వానికి మంచిదన్నారు. దీనివల్ల ఒక్కటే రాజధాని తో ప్రభుత్వం విజయపథంలో వర్ధిల్లుతుందని వేదపండితులు, దైవజ్ఞ, బ్రహ్మశ్రీ, జ్యోతిష్య కేసరి, కామవరపు విజయమారుతి శర్మ తెలిపారు. నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, వారి సహచర వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# సర్కారు బడుల్లో మెరుగైన విద్య..

**-మండల కేంద్రంలో జయశంకర్ మన ఊరు- మనబడి కార్యక్రమం**
**-పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కార్ బడుల్లో మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే మండల కేంద్రంలో పర్యటించి జయశంకర్ మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి మౌలిక వసతులు రూపకల్పనలో భాగంగా, 7 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, మిగతా ఏడు పాఠశాలల్లో వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2023– 24 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాలు ఆశాజనకంగా వచ్చి సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం చేరుకోవడానికి మెరుగ్గా చదువుకోవాలని కోరారు. పదో తరగతి ఉత్తీర్ణత తర్వాత విద్యార్థులు విజయ లక్ష్యం కొరకు పరుగులు పెట్టేందుకు ఉపాధ్యాయులు కింది తరగతిలోనే పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. సర్కార్బడుల్లో ప్రతిరోజు ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ను అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలకు రూ 11 లక్షల 57 వేల 500 లు నిధులు ఇవ్వడం జరిగిందని, ఎమ్మెల్యే నిధుల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యకు రూ 2 కోట్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల భవిత కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ప్రతి విద్యార్థి శ్రద్ధతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గతంలో ఉండేదని ఎమ్మెల్యే దృష్టికి కాంగ్రెస్ నాయకుడు చెరుకూరి రవి తీసుకువెళ్లగా ఈ విద్యా సంవత్సరం మండల కేంద్రంలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కను నాటారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కొరకు ఇంటి ఆవరణంలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎంపీఓ సబ్నా, గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ను ఆంగోతు వెంకటేశ్వరావు, మహిళ్లా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు, సభ్యులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణారావు, దుబ్బాకుల రాము, నేరెళ్ల లాలయ్య, ఇనపనూరి జమలయ్య, మరకల్ల లక్ష్మారెడ్డి, గాలం కాటంరాజు, మైనార్టీ నాయకులు గఫార్, బాజీ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల .**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –త్రాగునీటి సరఫరా లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు.బుధవారం పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండలం ప్రశాంత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు కలెక్టర్‌తో తమకు తాగునీరు సరఫరా చాలా కాలం నుంచి అందడం లేదని ఫిర్యాదు చేశారు. కలెక్టర్ మున్సిపల్ డిఈ మురళీకృష్ణ వివరణ కోరగా త్రాగునీరు సరఫరా చేస్తున్నామని వివరణ ఇచ్చారు. కలెక్టర్ దగ్గర్లోని గృహం లోకి ప్రవేశించి అక్కడ కులాయిని తిప్పి మంచినీరు వస్తున్నదా లేదా అని పరిశీలించి అక్కడ ప్రజలను అడగగా త్రాగునీరు సరఫరా జరగటం లేదని తెలిపారు . త్రాగునీరు రావడంలేదని నిర్ధారించి తప్పుడు సమాచారం అందించిన మున్సిపాలిటీ మురళీకృష్ణ కు షోకాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే తాగునీటి సరఫరా పునరుద్దించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తాగునీటి సరఫరా పై నివేదిక సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.

# కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**– పర్యవేక్షిస్తున్న చైర్మన్ దమ్మాలపాటి**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– వర్షాకాలం వచ్చే లోపు శానిటేషన్ పనులన్నీ పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా తీసుకున్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గత రెండు రోజులుగా పట్టణంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.పట్టణ ప్రధాన రహదారి, జేకే కాలనీ లో ఉదయాన్నే పారిశుద్ధ కార్మికులతో పాటే వెళ్లి అక్కడ దగ్గరుండి పనులు చేపిస్తున్నారు. ఈ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాలం వచ్చేలోపు శానిటేషన్ పనులన్నీ పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. పారిశుద్ధ కార్మికుల శ్రమని వృధా చేయకుండా పట్టణ ప్రజలందరూ కార్మికులకు సహకరించాలని కోరారు. చెత్తను బయట వేయకూడదని, వీధుల పరిశుభ్రత కోసం పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని చైర్మన్ కోరారు. ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ శీను, జవాన్లు అంజద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణం లో పాఠశాలల పునః ప్రారంభం

**- విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్**











కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - పండుగ వాతావరణం లో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా పాల్వంచ మండలం ప్రశాంత్ నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాల, లక్ష్మీదేవిపల్లి మండలం కొత్తూరు ఎంపీపీ పాఠశాల, గొల్లగూడెం జిపిఎస్ పాఠశాల, చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మండలం గొల్లగూడెం జిపిఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12 అంటేనే పాఠశాలలు ప్రారంభం మనందరికీ తెలుసు అని, సుమారు 50 రోజుల సెలవులు అనంతరం తిరిగి పాఠశాలలకు విద్యార్థులు వచ్చే రోజు చాలా ముఖ్యమైన ముఖ్యమైనదని ఆమె తెలిపారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా సంతోషకరమని ఆమె తెలిపారు. బడిబాట కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నప్పటికీ, ఎన్నికల సంఘం కల్పించిన ప్రత్యేక వెసులు బాటుతో మూడు నెలలు ఎంతో కష్టపడి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలన్నిటికీ మరమ్మత్తులు చేపట్టామని తెలిపారు. గత కాలంలో జూన్ నెలాఖరు నాటికి పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగేదని కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి చొరవతో విద్యా సంవత్సరం మొదటి రోజే విద్యార్థులకు ఏక రూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగాయని తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక ద్వారా మాత్రమే పాఠశాలలో మొదటి రోజున ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు విజయవంతం చేయగలిగామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 63 వేల మంది విద్యార్థులు విద్యార్థులకు కేవలం 20 రోజుల్లోనే తయారీ ప్రక్రియ పూర్తి చేసామని, దీనికోసం అధికారులు రాత్రింబవళ్లు కష్టించారని తెలిపారు. జిల్లాలోని 858 పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టామని, మరమ్మత్తుల కోసం రూ 26 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి పాఠశాల గదులలో రెండు ఫ్యాన్లు రెండు లైట్లు, తాగునీరు, విద్యార్థిని, విద్యార్థులకు మరుగుదొడ్లు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. కేవలం నెలన్నర వ్యవధిలో 70% పాఠశాలలు పనులు పూర్తి చేశామని, రానున్న 15 రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా పాఠశాలలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు కల్పించే వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సాధించిందని, అన్ని సదుపాయాలు కల్పించిందని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎంతో అనుభవం కలిగిన వారని ప్రతి ఒక్క విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజుల్లో విద్యారంగంలో ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో మరే ఇతర పనులకు వెళ్లరాదని కలెక్టర్ కోరారు. విద్యార్థుల చదువు తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ప్రైవేటు విద్యాసంస్థలకు వెళ్లి ఫీజులు భారం ఆమె తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధనలు ప్రభుత్వం చేపట్టిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచకచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, డిఆర్‌డిఓ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంపీపీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో స్వర్ణయుగం మొదలు

**-ముద్రగడ వంశీ.**





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో స్వర్ణ యుగం అక్కడ మొదలైందని ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రణ వంశీ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందావత్ రమేష్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా ఇల్లెందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణ, మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో చరిత్రలో మొట్టమొదటిసారిగా చారిత్రాత్మకమైన విజయాన్ని సొంతం చేసుకున్న కూటమి, బుధవారం గన్నవరంలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంతో కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజా పరిపాలనకు ప్రారంభం అయ్యింది అని దేశ,రాష్ట్ర అతిరథ మహారథిలు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు,కేంద్రం మంత్రులు,అమితాషా,జేపీ నడ్డ, చిరంజీవి, రజనీకాంత్ తొ అశేష జనసైంద్రం మధ్యలో 4వ సారి ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారని, రాష్ట్ర మంత్రులు గా కూటమి నుండి జనసేన అధినేత పిఠాపురం ఏమ్మెల్యే పవన్ కళ్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఏమ్మెల్యే నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చన నాయుడు, మరి కొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారని చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు, సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని, నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తూ పనిచేస్తారని అందుకు మంత్రుల సహకారతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముందడుగు వేస్తుందన్నారు. రాష్ట్ర లో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అరాచకాలకు, ఇబ్బంది పడ్డ బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వారు తెలియజేశారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో బలంగా ఉంటుందని ఇప్పటికే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు రాష్ట్ర నాయకత్వానికి చంద్రబాబునాయుడు అనుమతి ఇచ్చారని, ఇందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, కారు నర్సన్న,బాబు,దేవరకొండ నవీన్, పొదిలా శ్యామ్,వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట, సూర్య(మేజర్‌న్యూస్) - అశ్వారావుపేట మండలంలో బుధవారం జరిగిన బడిబాట కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జారె విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. చదువు పట్ల అలసత్వం వహించకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. చదువుల పట్ల ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలకార్మిక వ్యవస్థను రూపు మాపటానికి బడిఈడు పిల్లలందరూ మంచిగా చదువుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ం

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**- కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**



కొత్తగూడెం అర్బన్, సూర్య ( మేజర్ న్యూస్) - ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా విద్యార్థిని, విద్యార్థుల చేరిక పట్ల స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం సందర్భంగా 35 వార్డ్‌లోని కూలిలైన్ హైస్కూల్లో ఇంచార్జ్ హెచ్‌ఎం లాల్ సింగ్ ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రుక్మాంగదర్ బండారి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థి విద్యార్థులకు ఏకరూప దుస్తులను, పుస్తకాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుంచి 19 తేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని వార్డులలో ఉపాధ్యాయులు, ఏఏపీఎస్ చైర్మన్, కమిటీ సభ్యులు ఇంటింటి తిరిగి బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని కోరారు. హై స్కూల్ ఇన్చార్జి హెచ్‌ఎం లాల్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లలను సర్కార్ బడులలోనే చేర్పించాలని కోరారు. ఏ.ఏ. పీ. ఎస్. చైర్మన్ మునగ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు మహిళా సంఘాలతో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీని ఏర్పాటు చేసి వీరి ద్వారా పాఠశాలలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం ,చిన్న చిన్న పరమత్తులు వంటి పనులను పూర్తిచేస్తూ సౌకర్యాలను కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చదువుల పట్ల విద్యార్థిని విద్యార్థులు అంకితభావం కలిగి ఉండాలి

**-బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**







దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్)- చదువుల పట్ల విద్యార్థినీ విద్యార్థులు అంకితభావం కలిగి ఉండి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరక్షరాస్యతను రూపుమాపే దిశలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గిరిజన బాలుర పాఠశాలలో, కళాశాల ప్రిన్సిపాల్ జాను నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ఘన స్వాగతం లభించింది. ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం విద్యార్థినీ విద్యార్థులకు చదువులు పట్ల బంగారు భవిష్యత్తు ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను వెచ్చించిందని తెలిపారు. ఈ దిశలోనే విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ దిశలోనే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు ఏకరూపు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థ కోసం నియోజకవర్గ పాఠశాలలకు రూ1కోటి 50లక్షలను మంజూరు చేయించారని విద్యార్థులు చదువులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చదువులలో ఉత్తీర్ణత పెంచాలన్నారు. ఈ క్రమంలోనే పిల్లల చదువులు పై ప్రత్యేక దృష్టి ఉపాధ్యాయులు సారించి ఉన్నతమైన ఫలితాలకు దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధర్ రావు, చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కక్కిరాల రమేష్, యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిన్న శెట్టి చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**-ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏజెన్సీ విధానాలను రద్దుచేసి, కార్పొరేషన్ ద్వారా పే స్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, హెల్త్ కార్డుల మంజూరు చేయాలని, ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట్ కల్పించాలని, ప్రభుత్వం విడుదల చేసే ప్రతి నోటిఫికేషన్ లో వెయిటేజ్ మార్కులు కలపాలని, ఉద్యోగి సర్వీస్ లో మరణించిన రిటైర్మెంట్ అయిన వారి కుటుంబ సభ్యులకు 10 లక్షల ఆర్థిక సహాయం చేసి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, ఉద్యోగ సెలవులు 15 నుండి 30 కి పెంచాలని మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలని, వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వారాంతపు సంత వేలం పాట

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రమైన టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు ఉదయం 11:00 గంటలకు టేకులపల్లి , గోల్య తండా గ్రామపంచాయతీ లు కలిసి ఉమ్మడిగా నిర్వహిస్తున్న శ్రీ కోదండ రామాలయం వారాంతపు సంత బహిరంగ వేలం పాట నిర్వహించబడునని గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ బుధవారం తెలిపారు. టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి సమక్షంలో రెండు పంచాయతీల ప్రత్యేక అధికారుల అధ్యక్షతన నిర్వహించటం జరుగునని తెలిపారు. ఆసక్తి గలవారు సంత నిబంధనల ప్రకారము పాటలో పాల్గొనవచ్చునని తెలిపారు.

## పెండింగ్ భోజనబిల్లులు అందజేయాలి. సిఐటియు.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని పాఠశాలలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే అందజేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేసారు. నాలుగు నెలల నుండి వేతనాలు కూడా విడుదల చేయలేదని, పాఠశాలలు ప్రారంభమైనవని వెంటనే బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు.కె. వీరన్న, రాణమ్మ, నాగమణి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పార్కల గండి ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే జారేకు ఘన స్వాగతం పలికిన హెచ్ఎం ధర్మ..

దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) -మండల పరిధిలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో బుధవారం జరిగిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పకుచ్చాల ను ఇచ్చి పాఠశాలలోకి ఘనంగా స్వాగతం పలికారు ఈ క్రమంలోనే ఇటీవల ఐటిడిఏ ఆధ్వర్యంలో జరిగిన పాఠశాల మరమ్మత్తుల పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే క్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు పూనుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యుఓ చంద్రమోహన్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**-విద్యార్థులకు యూనిఫామ్ పుస్తకాలు పంపిణీ.**





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం టేకులపల్లి మండలం బోడు గ్రామంలో బడిబాట, పాఠశాలల ప్రారంభం సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదగా విద్యార్థులకు యూనిఫామ్ పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం నాగజ్యోతి , ఏపిఎం రవికుమార్, సీసీ సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ ఇర్పా లక్ష్మి నారయణ, మాజీ స్కూలు చైర్మన్ వీరభద్రం, శేఖర్, రవికుమార్, శ్రీను, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొణిదెల పవన్ కళ్యాణ్

**-శుభాకాంక్షలు తెలిపిన వీరాభిమాని విజయలక్ష్మి**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ (తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు) కూటమి అత్యధిక నియోజకవర్గలలో గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసారు. అదేవిధంగా జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందుకుగాను జనసేన పార్టీ తరఫున అయన వీరాభిమాని విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో జనసేన పార్టీ తరుపున 21 స్థానాలలో పోటీ చేయగా 21 స్థానాలు గెలుపొందిన పార్టీ గా, 100% విజయం సాధించిన రాజకీయ పార్టీగా అరుదైన రికార్డును సొంతం చేసుకున్న ఘనత జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కె దక్కిందన్నారు. కూటమి అభ్యర్థుల విజయాలలో పవన్ కళ్యాణ్ పాత్ర మరువలేనిదని రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని పవన్ కళ్యాణ్ అభిమాని గా కోరుతున్నట్లు తెలిపారు.



# ఆర్టీసీ బస్టాండ్ లో బంక్ ఏర్పాటు పట్ల ప్రయాణికులు ఆగ్రహం

- నడి గ్రామంలో నిర్మించడం పట్ల గ్రామస్తులు ఆందోళన
- ఎదైనా జరగరాని ప్రమాదం జరిగితే దీనికి బాధ్యులు ఎవరు
- కనీస సౌకర్యాలపై దృష్టి సారించని ఆర్టీసీ
- ఆదాయం పై ఉన్న శ్రద్ధ ప్రయాణికులు గ్రామస్తుల, రక్షణ చర్యలపై లేదు
- దాతల దాతృత్వాన్ని నీరుగారుస్తున్న ఆర్టీసీ యాజమాన్యం








చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – చంద్రుగొండ మండల ప్రజలకు అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం సుమారు రూ 1కోటి విలువ గల పట్టా భూమిని ఆర్టీసీ కీ 1995 సంవత్సరంలో కాపుగంటి సత్యం బాబు (సత్తిబాబు) వారి తండ్రి కాపుగంటి రంగయ్య, దంపతుల పేరు మీద దానం చేసారు. ఆ భూమిలో ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నిర్మించి 1996 న ఆగష్టు 24న అప్పటి మద్యనిషేధ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభం చేసుకొవడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి బస్సు బస్టాండ్ లో ఆగేలా చర్యలు తీసుకున్నారు. అప్పటినుంచి చంద్రుగొండ మండల ప్రజలకు, ప్రయాణికులకు, ఆర్టీసీ సేవలు దగ్గరయ్యాయి. అంతవరకు బాగానే ఉన్న ఇటివలి కాలంలో ఆర్టీసీ అదికారులు బస్టాండ్ బాగోగులు పూర్తిగా గాలికి వదిలేసారు. దీంతో బస్టాండ్ లో కనీస వసతులు కూడా లేకపోవడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా బస్టాండ్ లో టాయిలెట్లు, మరుగుదొడ్లు, లేకపోవడంతో మహీళా ప్రయాణికుల అవస్థలు చెప్పడం వర్ణనాతీతం, అలాగే మంచినీరు, కరెంట్, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, లేకపోవడంతో బస్సులు కూడా బస్టాండ్ లోకి రావడం లేదు.దీంతో బస్టాండ్ పరిసరాలు రాత్రి సమయాల్లో మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలూ అడ్డగా మారింది.




**–ఆదాయం ఘనం అభివృద్ధి శూన్యం....**

చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండ్ లో ఆదాయం పరంగా సంవత్సరానికి సుమారు రూ 2లక్షల 50 వేలు ఆదాయం కిరాయి రూపములో సమకూరిన కూడా ప్రయాణికులకు కనీస వసతులు కల్పించడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఆదాయంపై ఉన్న శ్రద్ధ ప్రయాణికుల పై లేకపోవడంతో ప్రయాణికులతో పాటు గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు సైతం ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండల పరిషత్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ లో టాయిలెట్లకు, నిధులు మంజూరు చేసినా కూడా కావాలని చెప్పి ఆర్టీసీ బస్టాండ్ లో మరుగుదొడ్లు నిర్మించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**–అభివృద్ధి పేరుతో కొత్త నాటకానికి తెరలేపిన ఆర్టీసీ...**

ఆర్టీసీని బస్టాండ్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆర్టీసీ బస్టాండ్ లో పెట్రోల్ బంకును ఏర్పాటు చేస్తున్నామని ఆర్టీసీ అధికారులు చెప్పడంపై గ్రామస్తులతో పాటు ప్రయాణికులు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో మూడు పెట్రోల్ బంకులు ఉండగా మరో పెట్రోల్ బంకును నడి గ్రామంలో ఏర్పాటు చేయటం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఊరు బయట ఉండాల్సిన పెట్రోల్ బంకును నడి గ్రామంలో పెట్టడం పట్ల ఆర్టీసీ అధికారుల పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికే బస్టాండ్ చుట్టుపక్కల భారీగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు నిత్యం బస్సుల కోసం వందల సంఖ్యలో విద్యార్థులు, వ్యాపారస్తులు, కూలీలు, యువత పనుల మీద వెళ్లే ప్రయాణికులతో ఆ ప్రాంతమంతా జనసందోహం ఉంటుంది. అలాగే పదుల సంఖ్యలో బస్సులు నిత్యం ఈ బస్టాండ్ పైనుంచి ప్రయాణిస్తున్నాయి. ఇలాంటి సమయంలో జరగరాని ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత ఎవరు వహిస్తారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో ఏ సంబరాలు నిర్వహించిన బాణాసంచా కాల్చడం ఆనవాయితీగా వస్తుంది. బంకు సైతం ఊరికి నడి బొడ్డులో ఏర్పాటు చేయడంతో బాణాసంచా కాల్చిన సమయంలో ఏదైనా నిప్పురవ్వలు ఎగిరిపడి బంకు పరిసరాల్లో పడితే అప్పుడు జరగరాని ప్రమాదం జరిగితే ఊహించడానికి భయాందోళన కలిగిస్తుందని గ్రామస్తులు హడలెత్తిపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు బంకు నిర్ణయాన్ని మానుకొని చిరు వ్యాపారస్తులు ద్వారా వస్తున్న ఆదాయంతో ఆర్టీసీ బస్టాండ్ ను మరింత అభివృద్ధి బాటలో నడిపించి అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా కృషి చేయాలని మండల ప్రజలతో పాటు ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ సైతం మండల ప్రజలు, ప్రయాణికుల, ఆందోళనను దృష్టిలో పెట్టుకొని బంకు నిర్మాణ పనులను ఆపివేయాలని కోరుతున్నారు.

# విద్యానగర్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం



**– ప్రారంభించిన కలెక్టర్, జెడ్పి చైర్మన్**

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలో విద్యానగర్ గ్రామపంచాయతీలోని విద్యానగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలనే ఎన్నుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్యను అభ్యసింప చేసుకోవాలన్నారు. పాఠశాల పునః ప్రారంభం రోజునే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు ఉచితంగా అందజేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల భారం తగ్గి పిల్లలు ఉచితంగా మధ్యాహ్నం భోజనం,పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, ఉచిత ఫీజులతో విద్యను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ అనుభవం కలిగి నిష్ణాతమైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. కావున ప్రతి ఒక్కరూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని కోరారు. అనంతరం పిల్లలందరికీ పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బాధావత్ శాంతి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విద్యా చందన, ఆర్డిఓ, జిల్లా విద్యాశాఖ అధికారి జుంకీలాల్ , విద్యానగర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, చుంచుపల్లి తాసిల్దార్ పానెం కృష్ణ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి రాజకుమారి, ఎంపీడీవో విడివి అశోక్ కుమార్, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు, తదితరులు విరివిగా పాల్గొన్నారు.



# సింగరేణి పాఠశాల బస్సులు పునరుద్ధించాలి

**– డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలి**

**–పర్సనల్ మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త కర్నె బాబు రావు**




మణుగూరు,సూర్య (మేజర్‌న్యూస్) – మణుగూరు సింగరేణి పాఠశాల పునః ప్రారంభమైంది. బస్సులు పునరుద్ధరణతో పాటు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలిని కోరుతూ బుధవారం ఏరియా సింగరేణి పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ జి స్వరూపారాణి కి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల బట్టి చదువుకు భిన్నంగా కోల్ బెల్ట్ ప్రాంతంలో సింగరేణి కార్మికుల పిల్లలతోపాటు సమీప గ్రామాల విద్యార్థిని విద్యార్థులలో అక్షర జ్యోతిని వెలిగించడంతో పాటు కళలు, క్రీడలలో వారికి చక్కటి తర్ఫీదునిచ్చి వారి ఉన్నతికి ఎంతగానో దోహద పడ్డాయన్నారు. సింగరేణి కార్మికులు జగతికి వెలుగునిస్తే, సింగరేణి పాఠశాలలు కోల్ బెల్ట్ ప్రాంతంలో అనేకమంది విద్యార్థిని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాయని చెప్పటంలో అతిశయోక్తి లేదన్నారు. సింగరేణి పాఠశాలలలో కాలంతో పాటు మారుతూ మరింత మెరుగైన విద్యను అందించాలనే ఆశయంతో సెంట్రల్ సిలబస్ విద్యా బోధనకై ఆదేశాలతో పాటు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్, ఇతర డైరెక్టర్లకు ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి మణుగూరు ఏరియా సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. బుధవారం నుండి ప్రభుత్వ పాఠశాలలతో పాటు సింగరేణి పాఠశాల కూడా పునః ప్రారంభమైంది కానీ స్కూల్ బస్సుల పునరుద్ధరణకు సంబంధించి ఇంకా లాంఛనాలు పూర్తి కాలేదన్నారు. వీలైనంత త్వరగా బస్సులు అందుబాటులో ఉండే విధంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారులు బస్సుల పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే స్కూల్లో డైనింగ్ హాలు లేని కారణంగా చెట్ల కింద స్టూడెంట్స్ భోజనాలు చేయాల్సి వస్తోందని కోతులతో చాలా ఇబ్బంది పడుతున్నారని దయచేసి డైనింగ్ హాల్ నిర్మాణానికి, సెంట్రల్ సిలబస్ పూర్తిస్థాయి విద్యాబోధనకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి నాయకులు సంబరాలు





**– బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని పునస్కరించుకొని ఎన్డీఏ కూటమి నాయకులు సంబరాలు నిర్వహించారు.. బుధవారం చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రమాణస్వీకారాన్ని పునస్కరించుకొని టిడిపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో ఇండియా భాగస్వామ్య పార్టీలైన బిజెపి, జనసేన, పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని సంబరాలు నిర్వహించారు.. ముందుగా టిడిపి దిమ్మె వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారాధి సత్యనారాయణ మాట్లాడుతూ... ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య, జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, గుగులోత్ మోహన్ నాయక్, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, టిడిపి సీనియర్ నాయకులు కొదుమూరి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, నాయకులు బేతి సోమయ్య, నారపోగు రాంబాబు, గుగులోతు బాలు, లాల్ అహ్మద్, పోడియం శేఖర్, చిరుమామిళ్ల కిరణ్, పద్దం వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నాయకులు భుఖ్య అమర్నాథ్ సింగ్, గుగులోత్ ప్రకాష్ నాయక్, తదితర ముఖ్య నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి అనుకున్న గోలు సాధించాలి

**- విద్యార్థులకు ఏ అవసరం వచ్చిన నేను ముందే ఉంటా**
**- నా మొదటి గోల్ విద్య పైనే ఉంటుంది**
**- అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**







చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి తాను అనుకున్న గోలు సాధించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం పాఠశాలలు పునః ప్రారంభోత్సవాన్ని పునస్కరించుకొని చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినీలకు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన తర్వాత మూడు గోల్స్ పెట్టుకోవడం జరిగిందన్నారు. అందులో మొదటిది విద్యపైనే తన పూర్తి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నానన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్య పైనే మొదటి ఫోకస్ పెట్టిందని అందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద అత్యధికంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. నా రెండో గోలు వైద్యంపై ఉంటుందని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరిన్ని వసతులు కల్పించి ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమన్నారు. తన మూడో గోల్డ్ అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలన్నీ సస్యశ్యామలంగా ఉండేందుకు తాను నిరంతరం శ్రమిస్తానన్నారు. అనంతరం పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ శాలువాలు కప్పి మెమొంటోళ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి అశోక్, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఆర్ఐ షేక్ అక్బర్ బాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, కేశబోయిన నరసింహారావు, గాదె శివప్రసాద్, ఫజల్ బక్స్, బొర్రా సురేష్, సంకా శంకర్, బుంగ శీను, షేక్ అన్వర్, వసీం, ఇమ్రాన్, బంజర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కొండ్రు వెంకటేశ్వర్లు, మెకానిక్ చారి, పాల్గొన్నారు.

## మండల పరిషత్ కో ఆప్షన్ ఇంట విషాదం

**– కో ఆప్షన్ సతీమణి మహమ్మద్ లాల్ భీ కన్నుమూత**
**– నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఇమామ్ సతీమణి మహమ్మద్ లాల్ భీ (68) గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న సమయంలో ఆమెకు ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కింద పడిపోయారు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వైద్యుని పిలిపించి పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. దీంతో ఒక్కసారిగా విషాదఛాయలు అమ్ముకున్నాయి. మృతురాలికి ఆరుగురు పిల్లలు, అందులో నలుగురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు, ఉన్నారు. ఎమ్మెల్యే పరామర్శ.. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ లాల్ భీ, మరణ వార్త తెలుసుకున్న అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ చంద్రుగొండ లోని కోఆప్షన్ ఇమామ్, ఇంటికి వెళ్లి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం ఇమామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపి, టిడిపి, సిపిఎం, సిపిఐ, న్యూడెమోక్రసీ, పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

## పాఠశాలకు కుర్చీలు వితరణ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు బుధవారం కబ్ ఎడ్యుకేషనల్ అధినేత హైదరాబాద్, విద్యావేత్త, పూర్వ విద్యార్థి కల్లోజ్ వెంకటేష్ కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నామని, పూర్వ విద్యార్థి కల్లోజ్ వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి 20 కుర్చీలను పాఠశాలకు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)– మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో మంగళవారం రాత్రి పోలీసులు తనిఖీలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంతరాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్నారు. బుధవారం అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఎర్రగుంట గ్రామంలో మంగళవారం రాత్రి ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టగా ఒక కారులో వ్యక్తులు అనుమానస్పదంగా ఉండటంతో వారిని విచారించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణాజిల్లా, గుడివాడ బేతంపూర్ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు జలసాలకు అలవాటు పడి కారులో ప్రయాణం చేస్తూ తాళాలు వేసిన ఇంటిని టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేస్తున్నారు. గత నెలలో చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం, ఈనెల అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలో దొంగతనాలు చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ 1 లక్ష 44 వేల విలువగల బంగారు ఆభరణాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విస్సన్నపేట గ్రామంలో, దొంగతనం చేసిన ద్విచక్ర వాహనాన్ని రికవరీ చేశామన్నారు. ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించామని తెలిపారు. దొంగల ముఠాను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని సర్కిల్ ఇన్స్పెక్టర్ అభినందించారు.



# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలి



**-జడ్పీ సీఈవో చంద్రశేఖర్**

బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్) -విద్యార్థులు చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని జెడ్పి సీఈవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం సోంపల్లి గ్రామంలోని పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా వేసవి సెలవులు ముగించుకొని తిరిగి పాఠశాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తు తరాన్ని గుర్తుంచుకొని చిన్ననాటి నుండి పట్టుదలతో ఉన్నతమైన స్థాయికి ఎదగాలన్నారు. పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలను ప్రవేటు పాఠశాలకు పంపించి వేల రూపాయలు ఫీజులు కట్టి తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు పిల్లల చదువు విషయంలో వెనకబడినవారి గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పనులు సరైన సమయంలో పూర్తి చేయించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు జెడ్పి సీఈవోను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి ఎంపీఓ సునీల్ శర్మ ప్రధానోపాధ్యాయులు మోహన్ గ్రామస్తులు పండగ రాములు, గాదె నర్సిరెడ్డి, నస్కూరి లక్ష్మీనారాయణ, బాగి వెంకట్రావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోకల అనిత, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సైదులు, రవి ,తిరుపతమ్మ, సిబ్బంది పెంకే దారుగా, పండగ సుశీల, బర్ల అనసూర్యమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్బంగా మొక్కు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు...



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్థానిక మహాగణపతి ఆలయం వద్ద 116 టెంకాయలను స్వామి వారికి కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 116 టెంకాయలు కొడతామని మొక్కుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా మాట్లాడుతూ బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ మహాకూటమిగా ఏర్పడి వైయస్సార్ ప్రభుత్వాన్ని మట్టి కరిపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని విజయాన్ని సొంతం చేసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో చంద్రబాబుతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్, సహచర వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దిశలోనే బాణాసంచాలు కాల్చి పండగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, హమాలీ సంఘం నాయకుడు భోగిమి సత్యం, నాయుడు సుబ్బారావు, నాయుడు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ డ్రైవర్ను కొట్టిన కానిస్టేబుల్ పై చర్య తీసుకోవాలి

**- సింగరేణి జిఎం కు వినతి పత్రం అందజేసిన ఇఫ్టు.**





ఇల్లందు టౌన్,సూర్య, ( మేజర్ న్యూస్)- ఇల్లందు కోయగూడెం ఓసి కాంట్రాక్టు,అంబులెన్స్ డ్రైవర్ తాటి బిక్షంను విచక్షణరహితంగా కొట్టిన టేకులపల్లి పోలీస్ కానిస్టేబుల్ పైచర్యలు తీసుకోవాలని బుధవారం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్- ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఇల్లందు జిఎం ఆఫీస్ డ్రైవర్లు నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం పర్సనల్ మేనేజర్ పిఎం మోహన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో టేకులపల్లి హైటెక్ కాలనీకి సంబంధించిన ఓఅధికారి ఆంబులెన్స్ ను పంపించాలని ఫోన్ చేయగా ఆ అధికారి షిఫ్ట్ ఇంచార్జ్ కి ఫోన్ చేసి డ్రైవర్ను అంబులెన్స్ ఇచ్చి పంపారు. హైటెక్ కాలనీలో ఇంటికి వచ్చాక ఈలోపు పేషంటు ఆంబులెన్స్ ఎక్కను అని మోరాయించారు. దీంతో ఓ ఆఅధికారి టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. స్టేషన్ పోలీసు ఆంబులెన్స్ డ్రైవర్ కి ఫోను చేసి స్టేషన్ లోకి రావాలని డ్రైవరు బిక్షం కు తెలపడంతో వెంటనే ఆంబులెన్స్ డ్రైవర్ బిక్షం స్టేషన్ కు వెళ్ళాడు. ఏకా ఎకిన మాటకూడా మాట్లాడకుండానే ఇద్దరూ కానిస్టేబుళ్లు తాటి బిక్షం పై తమ ప్రతాపాన్ని చూపించారని, ఒళ్ళు కమలేలాగా కొట్టారని, డ్రైవర్ నోరు విప్పి అయ్యా నేను అంబులెన్స్ డ్రైవర్ ని నేను అధికారి ఫోన్ చేస్తే వచ్చాను. నన్ను కొట్టవద్దు, నేను పేషంట్ ప్రాణాలు కాపాడటందుకు వచ్చాను అని వేడుకున్న కనికరించని ఆకానిస్టేబుల్ ఇలా కొట్టడం హేయమైనచర్య అని షేక్ యాకుబ్ షావలి అన్నారు. రక్షించాల్సిన పోలీసులే ఈ విధంగా కొడితే ఇక ఎవరికి చెప్పుకుంటాం అని ఆవేదన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ పై చర్యలు తీసుకునే విధంగా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో డ్రైవర్లపై ఇలా చేయి చేసుకుంటే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు గుగులోతు రాజేష్, రవీందర్, సోహెల్, సీతారాములు, నరేష్ శ్రీధర్, బబ్లు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రాధక్క ఆశయ సాధనకై పోరాడాలి.- ఆవునూరి మధు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భారత పీడిత ప్రజల విముక్తికి ప్రజాయుద్ధ పంథా,ప్రతిఘటన పోరాటమార్గంలో సుదీర్ఘకాలం పాటు పనిచేసి అనారోగ్యంతో మరణించిన రాధక్క ఆశయ సాధనకై విప్లవ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ(యం-యల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు లు అన్నారు. బుధవారం ఇల్లందు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన రాధక్క సంతాప సభలో వారు మాట్లాడుతూ చదువుకునే సమయంలో విద్యార్థి ఉధ్యమానికి రాధక్క నాయకత్వం వహించిందన్నారు. రాజ్య హింసను, జైలు నిర్బంధాలను ఎదుర్కొని సుదీర్గకాలం పాటు విప్లవోధ్యమంలో జీవితకాలం పనిచేసిందని అన్నారు. ప్రతిఘటనోధ్యమ నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగా ఉధ్యమ రక్షణకు ఎంతగానో కృషి చేసిందన్నారు. గోదావరిలోయ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, లక్షలాది ఎకరాల పోడు భూములను పేదలకు పంచడంలో తన పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రాధక్క జీవితం ఆదర్శప్రాయమని, అక్క ఆశయ సాధన కోసం ప్రజాయుద్ధపంథా ప్రతిఘటన పోరాట మార్గంలో పనిచేయడమే నిజమైన నివాళని అన్నారు. ముందుగా రాధక్క చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(యం-యల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల,పట్టణ నాయకులు తోడేటి నాగేశ్వరరావు, బొగ్గారపు సంగయ్య, కల్తి సుభద్ర, కల్తి కోటమ్మ, రామిశెట్టి నరసింహారావు, పల్లి సుధాకర్, రాసాల లింగం, మండల వెంకన్న, జీవీ.సత్యనారాయణ, దేవ్లా, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో అందించే ఉచిత విద్య, స్కూల్ డ్రెస్సులు, పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో మీ చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీత లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, వార్డ్ కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, 17వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణి, స్కూల్ ప్రిన్సిపల్ జరీనా, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, వార్డు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బడిబాటను ప్రారంభించిన ఎంపీపీ

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం,ఎం. జ్యోతిరాణి ఆధ్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షురాలు భూక్యాసోనా ముఖ్యఅతిథిగా పాల్గొని బడిబాటలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, యూనిఫారాలను అందజేశారు. బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల భారం నుంచి, మంచి విద్యను పొందేందుకు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థులకు స్వీట్లు అందజేసి స్వాగతం పలికారు. సరస్వతి అమ్మవారికి, మహాత్మా గాంధీ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి, పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలను మామిడి తోరణాలు, బెలూన్లతో ఆకర్షణీయంగా అలంకరించారు. టీచర్ శౌరి ఇన్నయ్య,వివేకానంద యూత్ అధ్యక్షుడు లగడపాటి రమేష్,భవిత కేంద్రం టీచర్లు జానకి,స్వప్న, పేరెంట్ టీచర్ కళ్యాణి,విద్యార్థుల తల్లి దండ్రులు ఉపేందర్, సుశాంత్, రాజు, వెంకటేశ్వర్లు, డాక్టర్ చాంద్పాషా, మాధవి, స్రవంతి, అనూష, శిరీష, మాధవి, సాంబయ్య, వరలక్ష్మి, రాధిక, భాగ్యలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం గా నికోలస్ నే కొనసాగించాలి




**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా నికోలస్ నే కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివ శంకర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట మాట్లాడుతూ సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా నికోలస్ కు ప్రమోషన్ ఇచ్చి జిఎం ఎడ్యుకేషన్ గా బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని దీనిని సింగరేణి అధికారుల సంఘం వ్యతిరేకిస్తున్నారన్నారు. దీనిని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందని మైనింగ్ అధికారులకు సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం పోస్టు గత 20 సంవత్సరాల నుంచి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎడ్యుకేషన్ సిస్టంపై ఎటువంటి అనుభవం లేని సింగరేణి మైనింగ్ అధికారులు సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం గా రావడం వలన విద్యార్థులకు ఎన్నో మంచి అవకాశాలను రాకుండా వారికి అవగాహన రాహిత్యం వలన విద్యార్థులకు మేలు జరిగే మంచి అవకాశాలు సింగరేణి ప్రాంత విద్యార్థులు కోల్పోయారన్నారు. పర్సనల్ డిపార్ట్మెంట్, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ లలో అనుభవం ఉన్న అధికారులను సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా ఉండాలని కోటా శివశంకర్ కోరారు.

# సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

– ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – సత్తుపల్లి లోని జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో మేనేజర్ నరసింహారావును ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఇందులో ముఖ్యంగా జే.వి.ఆర్ ఓసి వర్క్ షాప్లో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని, డంపర్స్ పార్కింగ్ యాడ్ ఎక్స్టెన్షన్ చేపించాలని , డంపర్ల మరమ్మత్తులకు సంబంధించిన స్పేర్ పార్ట్స్ ను అందించాలని కోరారు. అదేవిధంగా ఓవర్ మెన్ రూమ్ ఎక్స్టెన్షన్ , నూతన డీజిల్ బోజర్ ప్రారంభించాల , ఉద్యోగులకు స్లేడేలు పెంచాలని, ఇన్సెంటివ్ ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్.టియుసి నాయకులు బట్టి విక్రమార్క, క్రాంతి కుమార్, నాగ ప్రకాష్, గోపి కుమార్, పోశం శ్రీనివాస్, భీముడు, కోటి, సురేష్, కిషన్ రావు, ఐవి రెడ్డి , మురళి , గుమ్మడి వెంకటేశ్వర్లు, బాలు, సందీప్, కిషన్ రావు, అఫ్రోజ, శక్రు, పిపి రాజు, చంద్రశేఖర్, రవిశంకర్, దిల్దారు ఖాన్, నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# సింగరేణి మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలి



**-జీ.ఎం.పర్సనల్‌కు వినతి పత్రం అందించిన సిఐటియు నాయకత్వం.**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –సింగరేణిలో జేఎంఇటీ నుండి ఓవర్ మెన్ ప్రమోషన్ కల్పించుట, మైనింగ్ స్టాఫ్ చార్జీ అలవెన్స్ సమస్యలు , కార్మికుల మెడికల్ ట్రీట్మెంట్ సమస్యలు పరిష్కరించాలని జీ.ఎం. పర్సనల్, వెల్ ఫేర్ బి.ఆర్. దీక్షితులు కి సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. సింగరేణిలో 2016 సంవత్సరంలో 600 మంది జేఎంఈగా అప్పాయింట్ అయ్యారని వారికి గైడెన్స్ ప్రకారం ఐదు సంవత్సరాలు సర్వీస్ తర్వాత ఓవర్మెన్ ప్రమోషన్ కల్పించాలి. ఓవర్ మెన్ ఖాళీలు ఉన్న కానీ సింగరేణి యాజమాన్యం వారికిచ్చిన ఆఫీస్ ఆర్డర్ లో ఉన్న గైడ్ లైన్స్ ను తుంగలో తొక్కి ఎనిమిది సంవత్సరాలు గడిచిన కూడా ఓవర్ మెన్ ప్రమోషన్ ఇవ్వకుండా షార్ట్ ఫైరింగ్ పనులు చేయిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇది సరైంది కాదని వారికి తక్షణమే గైడెన్స్ ను అనుసరించి వారికి ఓవర్ మెన్ ప్రమోషన్ కల్పించాలని కోరారు. షిఫ్ట్ లో చేసే మైనింగ్ సూపర్వైజర్లకు ఫస్ట్ షిఫ్ట్ వారంలో వీరిని ప్రొడక్షన్ కే టాయించి వీరికి సంబంధించిన వర్క్స్ మరియు వర్క్ మెన్ సేఫ్టీ సంబంధించి జనరల్ షిఫ్ట్ మైనింగ్ సూపర్వైజర్లకు కేటాయించుట వలన జనరల్ షిఫ్ట్ సూపర్వైజర్లపై పని భారం పెరుగుతున్నదని, జనరల్ షిఫ్ట్ పనులకు కేటాయించిన వర్క్ మెన్ సేఫ్టీ మరియు షిఫ్ట్ వర్క్ మెన్ సేఫ్టీ ఏ పనులు నిర్వాహణలో ఇందులో ఎవరికైనా ప్రమాదం జరిగినచో వీరిని జనరల్ షిఫ్ట్ సూపర్వైజర్లను బాధ్యులుగా యాజమాన్యం చేస్తున్నది. ఈవిధంగా చేయడంతో అధిక పని భారం వల్ల మానసిక ఒత్తిడి వల్ల ఉత్పత్తికే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కార్మికుల రక్షణ లోపించి ఫస్ట్ లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నవని అన్నారు . ఈ పద్ధతిని కొనసాగించవద్దని తక్షణమే మానివేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. మైనింగ్ స్టాఫ్ సూపర్వైజర్లకు చార్జీ అలవెన్స్ కోల్ ఇండియాలో చెల్లిస్తున్న విధంగా, ఆ గైడెన్స్ ప్రకారం సింగరేణిలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు మెడికల్ ట్రీట్మెంట్ సంబంధించి కార్మికులు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో ఆ ఏరియా హాస్పిటల్ లోనే ట్రీట్మెంట్ ఇచ్చుటకు సంబంధించి అతను పని చేస్తున్న ఏరియా నుండి హెచ్ఓడి హాజరైజేషన్ తీసుకురావాలని కోరడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అలాంటి కండిషన్స్ పెట్టవద్దని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గా విజ్ఞప్తి చేశారు.

# జవహర్ ఖని ఉపరితల గనిలో పంప్డ్ స్టోరేజ్ హైడల్ ప్రాజెక్టు ఏర్పాటు

– సింగరేణి డైరక్టర్ డి.సత్యనారాయణ రావు



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –ఇల్లందు ఏరియా జవహర్ ఖని ఉపరితల గనిలో ఏర్పాటు చేసే పంప్డ్ స్టోరేజ్ హైడల్ ప్రాజెక్టు పై టాటా కన్సల్టెన్సీ ఇంజనీర్లు సమర్పించిన సాధ్య సాధ్యాల నివేధిక (ప్రీ ఫిజబిలిటీ రిపోర్ట్) పై సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో సింగరేణి డైరక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు బుధవారం టాటా కన్సల్టెన్సీ ఇంజనీర్లతో, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. సింగరేణి సంస్థ లో మూసివేయబడిన ఉపరితల గనులను సద్వినియోగం చేసుకుని వాటి ద్వారా జల విధ్యుత్ ఉత్పత్తి చేపట్టే ఉద్దేశంతో సింగరేణి సంస్థ లో ప్రయోగాత్మకముగా ఇల్లందు ఏరియా లోని జవహర్ ఖని ఉపరితల గనిలో పంప్డ్ స్టోరేజ్ హైడల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. దీనిద్వారా సౌర విద్యుత్తు సాయంతో రాత్రిపూట జల విద్యుదుత్పత్తి చేస్తామని తెలిపారు. జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమైతే అందుకయ్యే వ్యయం, లాభనష్టాల్ని బేరీజు వేసే పనిని తాజాగా టాటా కన్సల్టెన్సీ బృందానికి అప్పగించామని తెలిపారు. అనంతరం టాటా కన్సల్టెన్సీ ఇంజనీర్ల బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారు సమర్పించిన , పంప్డ్ స్టోరేజ్ హైడల్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు అయ్యే ఖర్చు, ఉత్పత్తి సామర్థ్యాల ప్రీ ఫిజబిలిటీ రిపోర్ట్ ను వివరించారు. ఈ కార్యక్రమం లో జిఎం(సిపిపి) ఏ.రవి కుమార్, జిఎం(ఈఎం) సోలార్ జి.ఎస్. జనకిరామ్, జిఎం(సర్వే) ఎండి.జైనులబద్ధీన్, చీఫ్(ఈఎం) పిపిడి, హైదరాబాద్ ఎన్వికేవిశ్వనాథరాజు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్, సంబంధిత అధికారులు, టాటా కన్సల్టెన్సీ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ట్రైనీ మైనింగ్ ఉద్యోగ ధరఖాస్తుకు సవరణ విడుదల

**-జి.ఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్.సి.**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారు 2024 ఫిబ్రవరి 23న విడుదల చేసిన ఎక్సటర్నల్ ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ నం 01/2024 కు కొనసాగింపుగా బి.టెక్. (మైనింగ్) ఫైనల్ ఇయర్ చదువుతున్న వారికి మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ కొరిజెండమ్ (సవరణ) ను విడుదల చేశారు. బి.టెక్. (మైనింగ్) ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు ఈ నెల 13తేది నుండి 19 వరకు సింగరేణి సంస్థ వెబ్సైట్ లో మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకొనవచ్చునని , పూర్తి వివరాలకు నోటిఫికేషన్ చూడవలసిందిగా జి.ఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్.సి. బి.ఆర్.దీక్షితులు తెలియజేసారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ

**- మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే సరఫరా చేయబడిన ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల 2 ఇంక్లైన్ పాఠశాలలో కొత్తగూడెం మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ బుధవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు బడికి రావాలని, చక్కగా చదువుకొని తల్లిదండ్రులకి , గురువు లకు మంచి పేరు తేవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదనరావు విద్యార్థులకు చాక్లెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శివరామకృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ను పరామర్శించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– సీనియర్ విలేఖరి, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండలరావు ఇటీవల కాలంలో కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన్ని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పరమార్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేము అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తనను పరామర్శించి మనోధైర్యాన్ని నింపిన ప్రజా నాగా సీతారాములుకు కొండల రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, వెంకట్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – బోనకల్ మెడికల్ ఆఫీసర్ వేముల స్రవంతి




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
అక్కడక్కడ వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలని బోనకల్ మండల మెడికల్ ఆఫీసర్ డా. వేముల స్రవంతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆళ్లపాడు, రావినూతల గ్రామాలలో మెడికల్ క్యాంపులను నిర్వహించారు. రావినూతల గ్రామంలో 61 మందికి, ఆళ్లపాడులో 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి డయేరియా స్వల్ప లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. స్వల్ప లక్షణాలు ఉన్న బాధితులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. స్రవంతి మాట్లాడుతూ పలు గ్రామాల్లో డయేరియా కేసులు నమోదు అవుతున్న కారణంగా వర్షాకాలంలో త్రాగేనీరు, ఆహారం కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ మంచినీటిని కాచి చల్లార్చి త్రాగాలని, ఆహారాన్ని ఎప్పటికప్పుడు వేడిగా వుండేలా తీసుకోవాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తీసుకోరాదని, వర్షాకాలంలో మాంసాహారం, బయట అమ్మే తినుబండారాలకు దూరంగా వుండాలని సూచించారు. కూరగాయల శుభ్రంగా ఉప్పునీటితో కడిగిన తర్వాతనే ఉపయోగించాలని, ఇంటిలో తయారు చేసుకున్న ఆహార పదార్థాలనే తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ప్రజలందరూ ఇంటి పరిసరాలలో, డ్రైనేజీలలో, వీధులలో వర్షపు నిలువ ఉన్నచోట దోమ కాటు వలన మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. డయేరియా కేసులు ప్రబలుతున్న ఆళ్లపాడు, రావినూతల, బోనకల్ మరియు గోవిందా పురం ఎల్ గ్రామాల్లో గ్రామీణ మంచినీటి శాఖ అధికారులు నీటి శాంపిల్స్ ను కలెక్ట్ చేసి టెస్టింగ్ కొరకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి శ్రీనివాసరావు, పిడిఎమ్ఓ డా. సాయి ప్రియాంక, సూపర్వైజర్లు మంద దానయ్య, పి రాజ్యలక్ష్మి కార్యదర్శి జొన్నలగడ్డ పరుశురాం, ఎం ఎల్ హెచ్ పి సింధు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

## – కొదుమూరు వందనం లిఫ్ట్ ఇరిగేషన్‌కు 25 కోట్లు మంజూరు
## – ఇల్లు లేని పేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, –డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
## –రూ.4 కోట్లతో వందనం గ్రామంలో రోడ్డు పనులకు శంకుస్థాపన
## –వారంలో రెండు రోజులు నియోజకవర్గంలో పర్యటిస్తా



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
ప్రతినిమిషాన్ని సద్వినియోగం చేసుకుని మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బుధవారం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం వందనం గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో వందనం–పుట్టకోట గ్రామాల మధ్యన బీటీ రోడ్డు నిర్మాణానికి వందనం గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. చింతకాని మండలం రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించడానికి 25 కోట్ల రూపాయలతో కోధుమూరు– వందనం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్ఎస్పిఎల్ నీళ్ల ద్వారా రైతుల పొలాల్లో ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుందని వెల్లడించారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. వారంలో రెండు రోజులు మదిర నియోజకవర్గంలో పర్యటన చేసి అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తామని చెప్పారు. మిగతా ఐదు రోజులు మధిర శాసనసభ్యుడిగా డిప్యూటీ సీఎం గా రాష్ట్ర పాలనలో భాగస్వామ్యం అవుతూ మిగత జిల్లాల్లో పర్యటిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని చెప్పారు. అనంతరం రూ. 2కోట్ల 70 లక్షలతో చింతకాని మండలం రేపల్లెవాడ నుంచి ఎన్ఎస్పి కెనాల్, రూ. 5 కోట్ల 60లక్షలతో రేపల్లెవాడ నుంచి నేరడ, ఆరు కోట్ల రూపాయలతో పాతర్లపాడు నుండి గోవిందపురం వరకు బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నిర్దేశిత గడువులోగా ఈ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎంపీపీ పూర్ణయ్య కాంగ్రెస్ నాయకులు అంబటి కూరపాటి కిషోర్ మడిపల్లి భాస్కర్ కొప్పుల గోవిందరావు ఆవుల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**వైరా టౌన్,సూర్య న్యూస్):**
మండలంలోని అన్ని పాఠశాలలు బుధవారం పునః ప్రారంభం కావడంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను,ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని పాలడుగు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ప్రజా ప్రతినిదులు ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరి కనకదుర్గల చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,ఉన్నత లక్ష్యాలతో చదివుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాల పంపిణీ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని అన్ని పాఠశాలలు బుధవారం పునః ప్రారంభం కావడంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రజా ప్రతినిధి వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ ,మాజీ ఎస్ఎంసి చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు లు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ఉన్నత లక్ష్యాలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తొలి రోజు పాఠశాలకు విద్యార్థులు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్,నోట్ బుక్స్ అందజేత



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెంపుల గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత పాఠ్యపుస్తకాలు,యునిఫామ్స్,నోట్ బుక్స్ ఏఏపిసి చైర్మన్ పప్పుల విజయ,మాజీ సర్పంచ్ చింతమల్ల పద్మావతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సి. హెచ్.రవి,కో ఆప్షన్ సభ్యులు దావూద్ అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా ఏఏపిసి చైర్మన్ పప్పుల విజయ మాట్లాడుతూ..విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి రావాలని,గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని,పదవ తరగతి విద్యార్థులు మండలంలో ప్రథమ స్థానంలో నిలవాలని అన్నారు.దావూద్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో 10 జీపీఏ తెచ్చుకున్న విద్యార్థులకు 5000 రూపాయల నగదు ప్రోత్సాహం ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు కమల,సీత,సతీష్, అశోక్,మల్లయ్య, గణేష్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనటం జరిగింది.

# తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్ బి ఐ బ్యాంకు ను ఏర్పాటు చేయాలని

## –లీడ్ బ్యాంక్ మేనేజర్ డివిజనల్ బ్యాంక్ మేనేజర్ లకు వినతి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్ బి ఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని బుధవారం ఖమ్మం కలెక్టరేట్ ఎస్ బి ఐ లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి రివిజినల్ మేనేజర్ లింగస్వామి లకు తిరుమలాయపాలెం మండల ప్రజా సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు అందుబాటులో లేకపోవడంతో మండలంలో ని 60 కిలోమీటర్ల దూరం నుండి ఖమ్మం వెళ్లాల్సి వస్తుందని లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి రివిజినల్ మేనేజర్ లింగస్వామి వారికి వివరించి తెలియజేయడంతో వారు స్పందించి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్ బి ఐ బ్యాంకు ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ తాళ్లచెరువు ఎంపీటీసీ చుంచు వెంకటేశ్వర్లు సుబ్లేడ్ ఎంపీటీసీ పి కరుణ తిరుమలాయపాలెం ఎంపీటీసీ గోళ్ళ రేణుక లింగయ్య వెదుళ్ల చెరువు ఎంపీటీసీ భూక్య శాంత పిండిప్రోలు ఎంపీటీసీ పులు గుజ్జు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

సూర్య
గురువారం 13 జూన్ 2024

# రెండు సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టిన సోషల్ మీడియా

## -ఓ సామాజిక వర్గం ఏ కార్యక్రమం కు హజరు కావద్దు
## -సమావేశంలో దళితులు ఏకగీవ్ర తీర్మానం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సోషల్ మీడియా పోస్టులు రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టింది.చివరకు ఏకంగా ఓ సామాజిక వర్గం ఏ కార్యక్రమం కు వెళ్లవద్దని సంఘం పెద్దలు ఏకగ్రీవ తీర్మానం చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామం లో రెండు సామాజిక వర్గాలకు చెందిన ఓ వాట్సాప్ గ్రూపు లో ఉన్నారు.కాగా ఆ గ్రూపు లో దళితులు ఏదైనా పోస్టు పెడితే డిలీట్ చేయటం, వారిని ఏకంగా గ్రూపు నుంచి తొలిగిస్తున్నారు. ఇలా గత కొంత కాలంగా ఇరువర్గాల మధ్య వివాదం జరుగుతుంది.తమను అవమానిస్తున్నారని దళితులు పై అధిపత్యం చేస్తూ చిన్న చూపు చూస్తున్నారని బుధవారం గ్రామంలో సంఘం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. వారి ఇళ్లలో ఏ కార్యక్రమం జరిగిన తాము చేసే పనులు చేసేది లేదని,ఎందుకు ఎవరైనా వెళితే సంఘం చర్యలు తీసుకుంటుందని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆ సామాజిక వర్గం శుభ, ఆశుభ కార్యక్రమాలకు హాజరుకావొద్దని తీర్మానించారు.ఈ నిర్ణయం తో గ్రామంలో చర్చ అంశంగా మారింది.అధికారులు చేసుకొని ఇరు వర్గాల మధ్య కౌన్సిలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కుక్కల నరసింహారావు,కే.ఫ్రాన్సిస్, కుక్కల చంద్రయ్య,గురుమూర్తి, కోటయ్య,కనకారావు, వెంకటేశ్వర్లు,కే నరేష్, దావీదు,కే.పుల్లయ్య,సిద్దల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మోగిన బడి గంట

## - విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ





తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- రాష్ట్రంలో బడిగంట మోగింది. 48 రోజుల తర్వాత పాఠశాలలు తెరుచుకున్నాయి. తొలిరోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ అన్నిరకాల విద్యాసంస్థలు తెరుచుకున్నాయి.48 రోజుల వేసవి సెలవుల అనంతరం పిల్లలు ఉత్సాహంగా బడి చేరుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ ప్రారంభమైంది. తిరుమలాయపాలెం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయం జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు , పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి : జల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలకు గొప్ప చరిత్ర ఉందని ఎంపీపీ మంగీలాల్ కొనియాడారు. విద్యార్థులు ఆసక్తిగా చదవడంతోపాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రి మండల, స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రమాణాలతో కూడిన విద్య

## -ఆచార్య జయశంకర్ బడి బాట పాఠశాల పునఃప్రారంభం కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**



ఖమ్మం రూరల్ మండల రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట పాఠశాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యను అందించడంతో పాటు పుస్తకాలు, యూనిఫామ్ అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల నాది అనే భావనతో ప్రతి ఒక్కరూ భావించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని వెల్లడించారు. విద్యతోనే భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను, యూనిఫామ్ ను మంత్రి అందించారు. ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను, బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని అన్నారు. పిల్లలు బడికి ఎక్కువ రోజులు సెలవులు పెడితే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని అన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని అన్నారు. పిల్లలకు అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైన విద్యను అందిస్తుందని అన్నారు. పిల్లలను పనులకు పంపకుండా బడికి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మి నారాయణ, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్డిఓ గణేష్, ప్రత్యేక అధికారి కె. శ్రీరామ్, ఎంఇఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో ప్రవేట్ ఎలాక్ట్రిషన్ మృతి...

## -న్యాయం చేయాలని మృత దేహంతో ఆందోళన

**కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్)..**



ఆయుర్వేద వైద్యశాలలో విద్యుత్ మరమత్తుల కోసం వచ్చిన ప్రవేట్ ఎలాక్ట్రిషన్ విద్యుత్ఘానికి గురై మృతి చెందిన సంఘటన కొణిజర్లలో బుధవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలప్రకారం వైరా మండలంలోని గొల్లపూడి గ్రామానికి చెందిన నారగాని.సతీష్ (27) ఖమ్మంలో నివాసం ఉంటూ ప్రవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కొణిజర్ల ఆయుర్వేద వైద్యశాలలో విద్యుత్ మరమత్తుల నిమిత్తం రావాలని పరిచయం ఉన్న సతీష్ కు తెలిపారు.వైద్యశాల ముందు నూతనంగా నిర్మించిన వెల్ నెస్ సెంటర్ షేడ్ కు విద్యుత్ సప్లై కోసం వైరింగ్ చేసేక్రమంలో ప్రమాదవశాత్తు షేడ్ కున్న ఐరన్ గ్రిల్స్ కు వైరుతాకటంతో విద్యుత్ ఘాతనికి గురై అక్కడే వేలాడుతూ ఉన్నాడు.వైద్యశాల సిబ్బంది,స్థానిక యువకులు కర్రలతో వైరును కొట్టడంతో కొంతసేపటికి వదిలిపెట్టడంతో సతీష్ కిందపడ్డాడు.అపస్మారక స్థితిలో ఉన్న సతీష్ కు సీపీఆర్ చేసి వైద్యం కోసం ఖమ్మం తరలిస్తున్న క్రమంలో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.మృతునికి భార్య సుధారాణి,చిన్నపాప కృప అమృత(1)ఉన్నారు.మృతదేహంతో ఆందోళన.... సతీష్ మృతదేహాన్ని ఖమ్మం ప్రధాన ఆస్పత్రి మార్చురీకి తరలింగా మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు ఆస్పత్రి వద్ద డిమాండ్ చేశారు.కొణిజర్ల ఆయుర్వేదవైద్యశాలకు సంబంధించిన వైద్యులు ఎప్పటికి రాకపోవడంతో ఆగ్రహంతో మృతదేహాన్ని తీసుకొని కొణిజర్ల పి హెచ్ సి ముందు ఉంచి ధర్నా చేశారు.కరెంట్ షాక్ తో మృతిచెందిన సతీష్ కుటుంబానికి న్యాయం చేయాలని,భార్యకు ప్రభుత్వం ఉద్యోగం అవకాశం కలిపించాలని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న వైరా సిఐ సాగర్,ఎస్సై శంఖర్ రావు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళకారులతో మాట్లాడినారు.వైద్యాధికారులు పిలిపించి న్యాయం జరిగే విధంగా కృషిచేస్తానని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్య...స్వర్ణలత

## -విద్యార్థులకు నోట్ బుక్స్,దుస్తువులు పంపిణీ

**కొణిజర్ల,సూర్య(మేజర్ న్యూస్)**



ప్రవేట్ పాటశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోఉత్తమ విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తపద్ధతి ఆలోచన చేస్తుందని స్థానిక ఎంపిటిసి సభ్యులు కొనకంచి.స్వర్ణలత పేర్కొన్నారు.పాఠశాలను బుధవారం పున:ప్రారంభించిన సందర్భంగా మండలకేంద్రంలో గల జిల్లా పరిష్యత్ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,దుస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రదనోపాధ్యాయుల అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎపిటిసి సభ్యురాలు కొనకంచి.స్వర్ణలత హాజరై నోట్ బుక్స్,దుస్తువులను అమెచేతుల మీదగా విద్యార్థులకు అందించారు.అనంతరం అమెమాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చింతశుద్ధితో పనిచేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా మంత్రులు డిప్యూటీ సి ఎం బట్టివిక్రమార్క,మంత్రులు తుమ్మల.నాగేశ్వరావు,పొంగిలేటి.శ్రీనివాస రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధికి సహకారం జరిగిద్దని ఆశాభావం వ్యక్తం చేశారు.బంగారు భౌష్యత్ కోసం విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోని అనుకున్నలక్ష్యాన్ని సాధించి పది మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమ%శీ%లో ఉపాధ్యాలు,ప్రవేట్ విద్యాసంస్థల నాయకులు కొనతం.ఉంశంఖర్,శాంతకుమార్ పాల్గొన్నారు.

సూర్య
గురువారం 13 జూన్ 2024

## పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం

### – చేసిన సందర్భంగా భారీ బైక్ ర్యాలీ






**సూర్య మేజర్ న్యూస్**

జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా అభిమానులు ఖమ్మం నగరంలో పలుచోట్ల తపాసులు పేలుస్తూ కేరింతలతో డాన్స్ లు వేస్తూ డిజె సౌండ్ తో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పగడాల కిషోర్ , అడపాల నాగేందర్ మాధురి పూర్ణచందర్ రావు , గౌర శెట్టి వినోద్ కుమార్ , కావేరి సాయి , మలిశెట్టి సతీష్ , పసుపులేటి శ్రీధర్ , ఇవీఎస్ఎ తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు యూనిఫాం బుక్స్ అందిస్తున్న : ఎంపీటీసీ

### – ఉపాధ్యాయులు మాటను విద్యార్థులు గ్రహించి విద్యలో రాణించాలి

### –కోరట్లగూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని ఆచార్లగూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో యూనిఫామ్స్ టెక్స్ట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోరట్లగూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి విద్యార్థులకు యూనిఫామ్ బుక్స్ పంపిణీ చేశారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు మాటను విద్యార్థులు గ్రహించి విద్యలో రాణించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ సేవలను చేసుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయులు చెపుతున్న ప్రతి మాటను గ్రహించి విద్యలో రాణించాలని కోరారు.ప్రభుత్వం అందిస్తున్న సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,చక్కగా చదువుకొని రాణించాలని కోరారు.నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు డి.అన్నమ్మ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నవాబు పాషా,సునీల,రామలక్ష్మి, పార్వతి,అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ సుభద్ర విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పై సదస్సు : కరపత్రాల ఆవిష్కరణ

**ఖమ్మం జూన్ 12 :సూర్య మేజర్ న్యూస్**

రిజర్వేషన్ల చరిత్ర , దాని నేపథ్యం , రిజర్వేషన్ల అమలు , జరుగుతున్న తీరు తీరు తెన్నులు , నేడు ఆ రిజర్వేషన్లు ఎదుర్కొంటున్న సమస్యలు , సవాళ్లు అంశంపై ఈనెల 15వ తేదీన ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సును పురస్కరించుకొని రూపొందించిన కరపత్రాలను బుధవారం ఖమ్మం నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వేదిక చైర్మన్ డాక్టర్ కే వి. కృష్ణారావు , కన్వీనర్ షేక్ .నజీమా లు మాట్లాడుతూ ఎస్సీ , ఎస్టీ , బీసీలు , మైనార్టీ లకు బదులుగా అగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్లను ప్రసాదిస్తూ అసలు రిజర్వేషన్ ఉద్దేశాన్ని నీరుగారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . సామాజిక సాధికారిత కోణంలో రిజర్వేషన్లు ఆవిర్భవిస్తే ... పాలకులు ఆర్థిక ప్రతిపాదికనా రిజర్వేషన్ల అంశాన్ని చూడటం సమంజసం కాదన్నారు . కులగణన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం బీసీ లకు వారి జనాభా దామాషా అనుసరించి , అందరికీ ఆమోద యోగ్యమైన రీతిలో స్థానిక సంస్థ ల ఎన్నికలలో రిజర్వేషన్లను ప్రకటించి అమలు చేయాలని సూచించారు . ఈనెల 15వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఐఎంఏ హాలులో ఈ రిజర్వేషన్లు అంశంపై నిర్వహించనున్న



సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొని రిజర్వేషన్ల గురించి వివరిస్తారని తెలిపారు . మేధావులు , ప్రగతి శీల కాముకులు , ప్రజాస్వామ్యవాదులు, ప్రజాతంత్ర వాదులు, ఆలోచన పరులు, విద్యావేత్తలు, పలు ప్రజా , కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కన్వీనర్లు జంగిపల్లి రవి, రవీందర్ నాయక్, వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఝాన్సీ, వేదిక నాయకులు పాషా, శ్రీనివాస్ చారి, జగదీష్, వీరన్న , శ్రీనివాస్ నాయక్, రమేష్, రాంబాబు, సమితి ఉపాధ్యక్షులు నాగమణి , కార్యదర్శి జయ, నాయకులు లలిత, జ్యోతి , చందు , కల్పన తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు

## ప్రారంభమైన మొదటి రోజే దుస్తులు పుస్తకాలు పంపిణీ

### – తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఎన్. ఎస్. కెనాల్ కాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. విద్యాభివృద్ధికి బడ్జెట్లో ఎన్ని నిధులైన కేటాయిస్తామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తు పై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నిర్లక్ష్యధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమని భావన ప్రజల్లో కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, త్రాగునీరు, టాయిలెట్ రన్నింగ్ వాటర్ తో సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ సరైన సమయంలో అందిస్తే, మంచి ఫలితం ఉంటుందని, పాఠశాల తెరిచిన రోజునే అందేలా కార్యాచరణ చేశామన్నారు. ఇంగ్లీష్ మీడియంను బాగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు తెలిపారు. విద్యా వ్యాప్తి లో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తామన్నారు. ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఆయన అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. విద్యపై ఎంత ఖర్చైన ప్రభుత్వం వెనకాడదని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన చేస్తుందని అన్నారు. 2 వేల కోట్ల నిధులతో మిగిలిన సగం పాఠశాలలకు వసతుల కల్పన చేసి, కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతామని అన్నారు. పేద పిల్లలే అగ్రస్థానంలో వుండేలా, విద్యాశాఖ కు సంబంధించి, ఎక్కడా లోటు లేకుండా చేస్తామన్నారు. మెగా డిఎస్సి ద్వారా సుమారు 10 వేల పోస్టుల భర్తీచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు విధుల నిర్వర్తించాలని అన్నారు. అనేక కష్టాలున్న ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాల ల్లో ఆధునిక విద్య, ఆధునిక వైద్యం అందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పాఠశాలలు పునఃప్రారంభం నాడే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడం చాలా హర్షించదగ్గ పరిణామమని అన్నారు. విద్యార్థుల యూనిఫామ్ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారుచేయించామన్నారు. కటింగ్, కాజా, బటన్ మిషన్ల పట్ల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు ఆయన తెలిపారు. యూనిఫామ్ మంచి నాణ్యత తో ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు, పాల్గొన్నారు.

సూర్య

# ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది...

## -6 గ్యారంటీల్లో ఐదు అమలు చేశాం
## -బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు











**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాధపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరినీ దృష్టిని ఆకర్షించింది.నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి,, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని వారు సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు ఆని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నది, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నది భట్టి విక్రమార్క అన్నారు. సీతారామ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నది డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించాము అన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నది అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నది గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదు. ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయి అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశాము అని తెలిపారు. ఆర్టీసీ ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నాము బీఆర్ఎస్ నాయకులకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ఇష్టం లేనట్టుగా ఉంది అందుకే ఉచిత ఆర్టీసీ బస్సు పథకం నడవదంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నాము. గత పాలకులు ఏడు లక్షల కోట్ల పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపారు ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి మా ప్రభుత్వం అడుగులు వేస్తున్నది అని తెలిపారు.గత ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతి నెల 15 తర్వాతనే వేతనాలు ఇచ్చేది మేము అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు ఇస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్న వాటి ద్వారా కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు, ఇది బిఆర్ఎస్ నాయకుల కంటికి కనబడటం లేనట్టుంది కళ్ళు లేని కబోదులుగా మాట్లాడటం విడ్డూరంగా ఉన్నది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఒకప్పుడు అందమైన టూరిస్ట్ ప్లేస్.. పర్యాటక శాఖ శీతకన్ను.. నేడు కళా విహీనం

**సూర్య మేజర్ న్యూస్:-**

పాలేరు జలాశయం ఒకప్పుడు పర్యాటకులతో కళకళలాడేది. అలాంటి పర్యాటక కేంద్రం పై పర్యాటక శాఖ శీతకన్ను వేయడం, ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ ప్రాంతం పర్యాటకులకు ఆతిధ్యం ఇవ్వలేకపోతోంది.జిల్లా సరిహద్దు లో ఉన్న పాలేరు జలాశయం, దాని చుట్టూ ఉన్న పార్కులు కళావిహీనంగా మారటంతో పర్యాటకుల సంఖ్య తగ్గింది. పార్కులకు వచ్చే వారి రద్దీ తగ్గిపోవడం తో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. అద్వానంగా ఉన్న పార్కును అభివృద్ధి చేసి జలాశయం లో బోటింగ్చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరులో పాలేరు రిజర్వాయర్ దశాబ్దాల కాలం నుంచి అందమైన పార్కులు ఉండేవి. ఒకవైపు రిజర్వాయర్ ఉండటంతో ఆహ్లాదమైన వాతావరణం, పార్కులోని పచ్చదనం పాలేరు రిజర్వాయర్ పర్యాటకులను మైమరిపించేది. జిల్లా పర్యటక శాఖ రెండు పార్కులను ఏర్పాటు చేసింది. ఫౌంటేన్లను ఏర్పాటు చేసి, బోటింగ్ సదుపాయంన్నిసమకూర్చింది. ఐదుగురు కూర్చునే మర బోట్ల కు తోడు 24మంది కూర్చుని పాలేరు జలాశయంలో విహరించే అవకాశం కలిగిన పెద్ద మర బొట్లను ఏర్పాటు చేసింది. పిల్లలు ఆడుకునేదుకు నిర్మించి ప్రత్యేకమైన పార్కు పిల్లలతో రద్దీగా ఉండేది.ఖమ్మం హైదరాబాద్ ప్రధాన రహదారి కావడం రహదారి పక్కనే ఉన్న పాలేరు జలాశయం చుట్టూ కొండలతో ప్రధాన రహదారి పక్కన టూరిజం పార్క్ ఉండటంతో పర్యాటకులు ఖమ్మం జిల్లాతోపాటు సూర్యాపేట నల్గొండ జిల్లాల నుంచి పర్యాటకులు పాలేరు రిజర్వాయర్ వద్ద ఉన్న టూరిజం పార్కును కుటుంబ సభ్యులతో సందర్శించుకునేవారు. ప్రధాన రహదారిపై ప్రయాణించే వారు పాలేరు జలాశయం వద్ద ఆగి సేదతీరుతారు.

అలాంటి టూరిజం పార్కుకు రానురాను పర్యాటకశాఖ పార్కు పై శ్రద్ధ చూపకపోవడంతో నేడు పార్కు రూపుకోల్పోయింది. అసాంఘిక కర్యక్రమలకు నిలయంగా మారిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్రీయ రహదారి పక్కనే ఉన్న ఈ పాలేరు టూరిజం పార్క్ ను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ,అధికారులు చర్యలు తీసుకోవాలని పర్యాటకులు స్థానికప్రజలు కోరుతున్నారు.



నేడు సత్తుపల్లి నియోజకవర్గంలో పాఠశాలలు సందర్శించనున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్